# విస్తరణపథంలో వాటికా బిజినెస్ సెంటర్




హైదరాబాద్: దేశానికి చెందిన అతిపెద్ద బిజినెస్ సెంటర్ ప్రొవైడర్లలో ఒకటైన వాటికా బిజినెస్ సెంటర్ హైదరాబాద్‌లో బుధవారం తన రెండవ సెంటర్‌ను హైటెక్ సిటీ వద్ద దివ్యశ్రీ ఒమెగా పేరిట ప్రారంభించింది. ఈ సంస్థ ఈ త్రైమాసికంలో ఇప్పటికే చెన్నై, న్యూఢిల్లీ, నోయిడాలలో తన బిజినెస్ సెంటర్లనుప్రారంభించింది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో 12 బిజినెస్ సెంటర్లను కలిగి ఉంది. హైదరాబాద్ బిజినెస్ సెంటర్ అవసరాల కోసం ఆయా కార్పొరేట్‌ల నుంచి వస్తున్న డిమాండ్ నేపథ్యంలో దీన్ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ చైర్మన్ వినీత్ తెలిపారు. వాటికా బిజినెస్ సెంటర్ గత నాలుగు నెలల్లో తన ఫ్లోర్ ఏరియాను 50 శాతం వృద్ధి చేసుకుందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా అత్యుత్తమ కార్యాలయాల్లో ఏయే సదుపాయాలు ఉండాలని హైదరాబాద్ కోరుకుంటున్నది అనే అంశంపై సంస్థ రూపొందించిన నివేదికను కూడా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని వివిధ సంస్థల అభిప్రాయాలను ఇందులో పొందుపరిచారు. హైదరాబాద్‌లో ఈ సంస్థ 28 వేల చ.అ. ప్రైమ్ కమర్షియల్ స్పేస్‌ను అందిస్తోంది. పలు రకాల సదుపాయాలతో పాటుగా వర్చ్యువల్ ఆఫీస్ స్పేస్ ప్యాకేజీలను కూడా ఆఫర్ చేస్తోంది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ వినీత్ మాట్లాడుతూ ఏటా 6 వరకు నూతన బిజినెస్ సెంటర్లను ప్రారంభించాలన్నది తమ లక్ష్యమన్నారు. వాటికా బిజినెస్ సెంటర్‌కు 90 శాతం యావరేజ్ అక్యుపెన్సీ ఉందన్నారు.